2

# మన మతాచారములకు ఒక వాక్యభాగమును అన్వయించడం ఎలా

## (భాగం 2)

*ప్రారంభమునకు: ఈ ఆధునిక కాలంలో దేవుడు తన సంఘంపట్ల ఉండాలనుకున్న మాదిరిని మనం ఎలా కనుగొనగలం? దేవున్ని ఎలా ఆరాధించాలన్న విషయమై ప్రతి తరం విజయవంతంగా నిర్ధారించగలదు? ప్రతి తరంలోని సంఘం అనుసరించాల్సిన విధానాన్ని క్రొత్త నిబంధన తీర్మానించగలదా?*

పునరుద్ధరణ సూత్రమును అనుసరించుటకు ప్రజలు అంగీకరించినప్పుడు, ఈనాటి సంఘ ఆచారములన్నిటిలో లేఖనములను అన్వయించే సవాలును వారు ఎదుర్కోవాల్సియుంటుంది. మనం వాక్యం చేతనే నడిపించబడాలి. క్రొత్త నిబంధన సంఘాన్ని ప్రతి విషయంలోనూ పునరుద్ధరించడం మన లక్ష్యం. కానీ సంఘ జీవితపు ఇతర విషయాల్లో మరిన్ని ప్రశ్నలు లేవనెత్తబడాలి.

ఇక్కడ ఒక ఉదాహరణను చూడండి: క్రొత్త నిబంధనలో ప్రభురాత్రి భోజనం అనుసరించబడినది రెండు సందర్భాల్లో అదీనూ రాత్రివేళలో కాబట్టి, ప్రభు రాత్రి భోజనాన్ని ఈనాటి సంఘం రాత్రివేళలోనే అనుసరించాలని మనం చెప్పవచ్చా? ఈ ప్రశ్న ఇంతకాలంవరకు సంఘాన్ని చీల్చేదిగా లేదు కాబట్టి యిలాంటివే కొన్ని ఉన్నాయి. కొన్ని అవసర విషయాలలో బైబిలును ఎలా అనుసరించాలన్న విషయాన్ని నిర్ధారించడం కష్టం అని యిలాంటి ప్రశ్నలు చెప్తున్నాయి.

పెంతెకొస్తు దినాన స్థాపించబడిన సంఘం యొక్క ప్రాముఖ్య అంశములు పునరుద్ధరించబడాలని మనకు తెలుసు. ఇందుకు భిన్నంగా, పునరుద్ధరించబడనక్కర్లేని అంశములు కొన్ని ఉన్నాయి. ఎందుకంటే, అవి మొదటి శతాబ్దపు సంఘానికి మాత్రమే చెందినవి కానీ తరువాత కాలపు సంఘానికి సంబంధించినవికావు. లేదా అవి మానవ విమర్శకు వదిలేయబడిన సంఘ పనికి చెందినవి.

ఈనాటి సంఘానికి సంబంధించి క్రొత్త నిబంధనలో ఏది చెందియున్నదో చెప్పేందుకు ఈ పాఠం ఉపకరిస్తుంది. ఇటువంటి ప్రశ్నలపై క్రైస్తవులు ఏకాభిప్రాయమునకు రానప్పుడు ఏం చేయాలన్న దానిపై విధి విధానాలనూ చెప్తుంది.

### ఈనాటి సంఘమును ఏది నిర్బంధించునో కనుగొనడం

ఈనాటి సంఘము విషయంలో ఏ ఆచారాలు సంబంధించియున్నాయో క్రొత్త

**మూడు విధానాలు**

ఈ ప్రశ్నకు గల సమాధానం క్రొత్త నిబంధన బోధన లేదా దృవీకరణ, ఆచారముల ద్వారా మూడు విధానాల్లో కనబడుతుంది: ఆజ్ఞ ద్వారా, మాదిరి మరియు అవసరమగు భావన, వీటి గురించి చూద్దాము.

*ప్రత్యక్ష ఆజ్ఞ:* కొన్నిసార్లు ఆది సంఘమునకు ప్రత్యక్ష ఆజ్ఞలు ఇయ్యబడ్డాయి. ఇందులో ఏదైనా ప్రత్యేక కారణం ఉంటేనే తప్ప, ఆది సంఘమునకు ఇయ్యబడిన ఆజ్ఞలన్నియూ ఈనాటి సంఘమునకు అన్వయింపబడవు.

క్రొత్త నిబంధనలోన కొన్ని ఆజ్ఞలు అందరికీ అన్నివేళలా అన్వయించేవికావు. "ఇకమీదట నీళ్లే త్రాగక నీ కడుపు జబ్బు నిమిత్తము తరచుగా వచ్చు బలహీనతల కోసరము ద్రాక్షారసము కొంచెముగా పుచ్చుకొనుము" (1 తిమోతి 5:23) అని పౌలు తిమోతికి చెప్పాడు (ఆజ్ఞాపించాడు). ఇది ఆజ్ఞాగా కనబడుతుంది, అయితే ఇది కేవలం తిమోతి నిమిత్తం ఉద్దేశించినది. అలాగే "పవిత్రమైన ముద్దు పెట్టుకుని ఒకనినొకడు వందనములు చేయుడి" (రోమీయులకు 16:16) అని కూడా పౌలు చెప్తున్నాడు. ఇది కూడ ఆజ్ఞ అయినా ఇది అందికీ అన్నివేళలా వర్తించదని మనకు తెలుసు.

*అనుమతించు ఉదాహరణ.* కొన్నిసార్లు క్రొత్త నిబంధన ఉదాహరణ ద్వారా బోధిస్తుంది. దైవావేశిత మార్గదర్శకం ద్వారా క్రైస్తవులు ఏదైనా చేసినప్పుడు, ఆ కార్యం దైవిక "అనుమతి పొందిన మాదిరిగా" ఉంటుంది. ఈ మాదిరి, తరువాత ఆజ్ఞగా ఎంచబడుతుంది. ఇటువంటి సందర్భాలలో ఆ మాదిరి వెనుక ఒక దైవిక ఆజ్ఞ ఉంటుంది.

కొన్నిసార్లు అపొస్తలులు, ఆది క్రైస్తవులు చేసినవి ఆధీకృతమైనవిగా లేదా ఆచరింపదగ్గవిగా ఉండవు. క్రొత్త నిబంధనలో ప్రభురాత్రి భోజనం ఆచరించబడిన రెండు సందర్భాలలోనూ అది రాత్రివేళ జరిగింది.[1] దీనిని అపొస్తలులు జరిగించారు కాబట్టి మనం రాత్రిపూట ప్రభువు భోజనాన్ని ఆచరించాలా? ఖచ్చితంగా "లేదు" అని చెప్పాలి.

*అనవసరమగు భావన.* అవసరమయ్యే భావన లేదా ఉదాహరణ కూడా క్రొత్త నిబంధన బోధిస్తుంది, దృవీకరిస్తుంది. కొన్నిసార్లు ప్రత్యక్ష ఆజ్ఞ లేదా ఆధీకృత ఉదాహరణ ఉండదు. అప్పుడు క్రొత్తనిబంధన సంఘం ఏం చేయాలో వాక్యం చెప్తుందనుకునేలా ఆ భాగం దారితీస్తుంది. అలాగే అవసరమగు భావనా సూత్రం సరిగా ఉపయోగించబడితే, ఒక ఆచారం సందర్భమునుబట్టి అంతర్లీనంగా ఒక ఆజ్ఞ దాని వెనుక ఉంటుందన్న ముక్తాయింపునకు దారితీస్తుంది.

ఏ భావనలు "అవసరమో" ఎంచడం సులభం కాదు. ఫిలిప్పు చెరసాల నాయకుడు మరియు అతని కుటుంబం, లూదియ, ఆమె కుటుంబం వారు బాప్తిస్మం పొందారన్నప్పుడు (అపొస్తలుల కార్యములు 16:15, 33); కుటుంబంలోని పిల్లలు కూడ బాప్తిస్మం పొందారన్న భావనను కొన్ని మత శాఖలవారు నమ్ముతున్నారు. శిశు బాప్తిస్మమును ఆధీకృతం చేసేదిగా వీరు ఈ వాక్యములను తప్పుగా అర్థంచేసుకున్నారు. ఇటువంటి భావన "అవసరమగు" భావన కాదు. కుటుంబంలో పిల్లలు లేకుండ ఉండకపోవచ్చు కూడా!

ఈ మూడు విధాల వ్యాఖ్యాన పద్ధతి "ఆజ్ఞ – ఉదాహరణ – అవసరమగు భావన"

వాడేందుకు సులభం కాదు. కానీ ఇది దేవుడిచ్చిన పద్ధతి. లేఖనాలను ఈనాటి సంఘానికి అన్వయిస్తుండగా, అన్ని ఆజ్ఞలు సంబంధితం కావని, అన్ని ఉదాహరణలు నిశ్చితం కాదని, అన్ని భావనలు అవసరమైనవి కావని గుర్తుంచుకోవాలి.

## ఒక సూత్రము

"ప్రత్యక్ష ఆజ్ఞ," "అనుమతి పొందిన ఉదాహరణ" మరియు "అవసరమగు భావన" అనునవి ఉపయోగించేందుకు సులభంగా ఉండకపోయినా, ఈనాటి క్రైస్తవులపై అనుసరించదగ్గ క్రొత్త నిబంధన ఆచారమును నిర్ధారించే "ఒక్క దాన్ని" కనుగొనేందుకు ఇవి సహాయపడుతాయి: *ఒకవేళ ఈ ఆచారం మొదటి శతాబ్దపు క్రైస్తవులకు విశ్వాస విషయపరంగా అవసరమైనదైతే, ఈనాటి క్రైస్తవులకూ ఇది అవసరం. విశ్వాస విషయపరంగా ఇది వారికి అవసరం కాకుంటే, మనకూ ఈనాడు అది అవసరం లేదు.*

"*ఆ ఆచారం లేదా వాక్యభాగం అన్ని కాలాల సంఘమునకు సంబంధించి ఒక ఆవశ్యకతను ప్రతిబింబిస్తుందా?*" అని మనం ఆలోచించాలి. ఒక ఆచారం మొదటి శతాబ్దపు క్రైస్తవులకు ఆవశ్యకమైనదైతే ఈనాడు మనకూ అది ఆవశ్యకం అని మనం చెప్పవచ్చు. ఒకవేళ అది వారికి అవసరం కానట్లయితే, ఈనాడూ మనకది అవసరం కాదు. అయితే కొన్ని ఆజ్ఞాలతో "సమయానుసారం" (సమయానికతీతమునకు భిన్నంగా) లేదా సంప్రదాయ విషయాలున్నాయని గుర్తుంచుకోవాలి. ఇటువంటి ఆజ్ఞలలోని నిర్దిష్టములు ఈనాడు అన్వయించకపోవచ్చు. అందులోని అంతర్లీనంగా ఉన్న సూత్రం మనకు ప్రాముఖ్యంగానే ఉంటుంది. కాబట్టి "క్రొత్త నిబంధన *కాలాతీత ఆవశ్యకతలలో ఏది వారికి అవసరమైయుందో అది మనకూ అవసరం*" అని మనం చెప్పవచ్చు.

"ప్రత్యక్ష ఆజ్ఞలు," "నిర్దిష్ట ఉదాహరణలు" మరియు "అవసరమగు భావనలను" గుర్తించడం అంత సులువు కాదు కాబట్టి, ఈ విషయంలో మనకు ఉపకరించే కొన్ని సూచనలు ఇక్కడ ఇయ్యబడ్డాయి.

## ఆరు సూచనలు

ఒక వాక్య ఆచారం ఆచరించదగ్గదా లేదా అని ప్రశ్నించినప్పుడు, మనం వాక్యభాగంలో కష్టతర అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఈ క్రింది ఆరు సూచనలు (ఒకదానికొకటి పోలినట్లున్నా) అన్వయింపులో ఉపకరిస్తాయి.

1. *స్పష్టత. ఆ విషయంపై క్రొత్త నిబంధన ఎంతో స్పష్టముగా ఉందా?* ఆ వాక్యభాగం ఏ అర్థాన్నిస్తుంది, లేదా మొదటి పాఠకులకు అది ఏ అర్థాన్నిచ్చింది అన్న విషయంపై మనం నిశ్చయముగా చెప్పగలమా?

అంశ స్పష్టతకు సంబంధించి మనం ఈ ప్రశ్నలను అడగాలి: (అ) ఈ అంశంపై ఎంత వాక్యసమాచారం అందుబాటులో ఉంది? (ఆ) ఈ వాక్యం పై మనం ఇస్తున్న వ్యాఖ్యానం ప్రత్యేకమైనదా? "ఈ వాక్య భాగం గురించి ఈ సత్యాన్ని కనుగొన్నది నేను ఒక్కడినేనా!" అని మనం ప్రశ్నించుకోవాలి. (ఇ) ఈ వ్యాఖ్యానం ఊహాజనక భావనలను లేదా మానవ నిర్మిత విభాగాలకు చెందినదా?

2. *సమరూపం.* మొదటి శతాబ్దపు సంఘాలలో ఈ ఆచారం ఒకే రీతిగా ఆచరించబడిం

దనుటకు ఏదైనా ఆధారం ఉందా? ఉదాహరణకు, "పురుష ఆత్మీయ నాయకత్వమునకు" వ్యతిరేకంగా అది ఆది సంఘంలో సంప్రదాయ ఆధారమునకు సంబంధించినదని, దీనిని 21వ శతాబ్దంలో వ్యతిరేకించాలన్న వాదనకు వీటిని చెప్పవచ్చు. (అ) ఈ విషయంలో ప్రముఖ్యా వేదాంత భావనలున్నాయి (1 కొరింథీయులకు 14:34; 1 తిమోతి 2:13, 14) మరియు (ఆ) ఇది పాత నిబంధనలోనే గాకుండ క్రొత్త నిబంధనలోని "అన్ని సంఘాలు" ఏకరీతిగా ఆచరించిన ఆచరం (1 కొరింథీయులకు 14:33, 34).

3. *అవసరత. ఒక వాక్య భాగం లేదా ఒక ఆచారం మొదటి శతాబ్దపు సంఘానికి లేదా క్రైస్తవులకు అవసరమై యుందన్న సూచన ఏదైనా ఉందా?* అందులో "అవసరత" అనేది ఉందా లేక చెప్పబడిందా? (చూడండి అపొస్తలుల కార్యములు 5:29.) ఆ ఆచారం ఎంతగా విస్తరించింది? ఒకవేళ అది ఒక సంఘంలోనే చెప్పబడితే, అది సహోదరులకందరికినీ అవసరంగా ఉందా? అది ఆవశ్యకమైన వాటిలో ఒకటిగా ఎంచబడిందా? ఒకవేళ అది సంఘ కట్టడం వంటి యుక్తమైనదైతే దాని నిమిత్తం మనం నియమాలను చేయాలా? ఎంచబడిన ఆచారం లేదా పద్ధతిలో అలంకార లేదా వేదాంత ప్రాముఖ్యత ఏమైనా ఉన్నాయా? అందులో లోతుగా ఏదైనా ముఖ్య విషయం ఉందా?

4. *సార్వత్రికత. ఒక అంశం అన్ని కాలాల్లోనూ, సార్వత్రిక ఆవశ్యకతగా ఎంచబడిన సూచనలు గాని లేదా, వాక్యంలో సంప్రదాయ, సంస్కృతిపర సందర్భం ఏమైనా ఉందా?* ఉదాహరణకు, 1 కొరింథీయులకు 11లో తలముసుగు వేసుకోని స్త్రీ, తన భర్త అధికారమును తిరస్కరించిన స్త్రీగా పరిగణించబడుతుందని పౌలు సూచించాడు. కాబట్టి ఈ విషయం ప్రాంతీయ సంప్రదాయమునకు చెందినదిగా చెప్పవచ్చు.

వాక్యభాగంలో అన్నిటి సంప్రదాయాలు ఇమిడియున్నాయనుటకు 1 కొరింథీయులకు 11:6 ఒక ఆధారం. "కత్తిరించుకొనుటయైనను, క్షౌరము చేయించుకొనుటయైనను స్త్రీకి అవమానమైతే తలకు ముసుకు వేసికొనవలెను" అని పౌలు చెప్పుచున్నాడు (నొక్కి చెప్పింది నాది). కొరింథీ సంఘం ఉన్న ప్రాంత సంప్రదాయం ప్రకారం చూస్తే స్త్రీ క్షౌరము చేయించుకోవడం, కత్తిరించుకొనడం ఆమెకి అవమానం. అయితే, అది అన్ని ప్రాంత సంప్రదాయాలలో ఒకేలా ఉండదు. ఇక్కడ పౌలు చెప్తున్న సూచన, మొదటి శతాబ్దంలో కొరింథీ ప్రాతంలోనున్న సంప్రదాయ పరిస్థితులకు తగినది కాబట్టి, కొన్ని సమయాల్లో స్త్రీలు ముసుగు ధరించాలన్న నియమం సార్వత్రికంగా అన్వయించదగ్గదికాదు. అయితే, ఈ సూచన వెనుకనున్న సూత్రం అనగా, క్రైస్తవ స్త్రీలు ముసుగు ధరించడం ద్వారా తమ స్వపురుషులను గౌరవిస్తున్నారన్న అభిప్రాయం తమ ప్రాంతంలో కలిగించడం అన్నది మాత్రం సార్వత్రికంగా అన్వయించదగ్గది.

ఒక ఆచారం లేదా పద్ధతిని సంఘంలో కొనసాగించాలా వద్దా అన్న విషయాన్ని తీర్మానించేందుకు, మనం చేసే ఒక పని (ఇది ఒక్కటే కాదు) ఏమంటే, క్రొత్త నిబంధన కాలం తరవాత కాలంలో సంఘం దానిని అనుసరించిందా లేదా అని చూడడం. ఈ ప్రశ్నకు సంఘ చరిత్ర విధానం అధ్యయనం సహాయపడుతుంది.

5. *వేదాంతం. ఈ పద్ధతి లేదా ఆచారం ఏదేని వేదాంత సంబంధ సిద్ధాంతమునకు సంబంధించి యుందా?* అలా అయితే, ప్రతి స్థలంలోను, ప్రతి సమయంలోను అవి దేవుని సంఘంలో వాళ్ళు అనుసరించాల్సిన ఆవశ్యకత యుంది. ఒకవేళ ఆ ఆచారం వేదాంత

సిద్ధాంతములకు సంబంధించి యుండకపోతే దాన్ని అనుసరించే అవసరం ఈనాడు లేదు. ప్రభు రాత్రి భోజనం, బాప్తిస్మం, ఆరాధన సంబంధ ప్రశ్నలు ఎంతో ముఖ్యమైనవి. ఎందుకంటే, ప్రభు రాత్రి భోజనం అవసరం; బాప్తిస్మ ప్రాముఖ్యం. ఆరాధన సంఘ కార్యములలో ప్రాముఖ్యమైంది. ఆరాధనలో వాయిద్యరహిత ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమైనదా కాదా అన్నది కూడా ఇమిడియుంటుంది. ఎందుకంటే ప్రజలు ఏవిధంగా తనను ఆరాధిస్తారో దేవుడు చూస్తాడు. మరోవైపు, సంఘం కూడుకునే ఒక కట్టడంలో భుజించడం గురించిన ప్రశ్న ఏదేని ప్రాముఖ్య వేదాంత సత్యమునకు ఎలా సంబంధించి యుందో చూపడం కష్టం.

6. *సూత్రములు. ఒక వాక్య భాగం లేదా పద్ధతి ఏదేని సూత్రములను సూచిస్తుందా? లేదా అంత్యకాలం వరకు అనుసరించదగ్గ సూత్రములచే ప్రభావితమైయుందా?* ఉదాహరణకు, "పవిత్రమైన ముద్దుపెట్టుకొని ఒకనినొకడు వందనములు చేయుడి" (2 కొరింథీయులకు 13:12) అన్న ఆజ్ఞ ప్రాంతీయ సంప్రదాయములకు సంబంధించనదిగా కనబడుతుంది. కాబట్టి, వందనము చేయునప్పుడు ఒకరినొకరు ముద్దుపెట్టుకోవాల్సిన అవసరం లేదు. అయితే, ఈ ఆజ్ఞ వెనుకనున్న సూత్రం సమయానికతీతంగా అన్ని ప్రాంతాలవారు, తమ పద్ధతులకు అనుగుణంగా అనుసరించాల్సిన వందనమును చేయాలి.

**రెండు ఉదాహరణలు**

ఈ సూచనలు ఏవిధంగా ఉపకరిస్తాయో తెలుసుకునేందుకు, ఈ క్రింది ఉదాహరణలను చూద్దాము.

1. *"ఒకే పాత్ర."* ప్రభువు రాత్రి భోజన సమయంలో యేసు నియమించినప్పుడు, క్రొత్త నిబంధన "ఒక పాత్ర" అని చెప్తుంది. కాబట్టి మనం బల్లారాధన సమయంలో ఒకే పాత్రను లేదా ఒకే గిన్నెను ఉపయోగించాలని సంఘంలోని కొందరు భావిస్తారు. (మత్తయి 26:27లో "ఒక పాత్ర" అని KJVలో ఉంది.) అయితే "గిన్నె" అనేది అందులోని దానినే సూచిస్తుంది గాని గిన్నె స్వరూపాన్ని కాదు. అలాగే ఆది సంఘాలన్నియు "ఒకే పాత్రను" ఉపయోగించినట్లు సాక్ష్యాధారములు లేవు. "బల్లారాధన" ప్రాముఖ్యమైందే అయినా, ఒకే పాత్రని ఉపయోగించడంలో ఎలాంటి వేదాంత సిద్ధాంతములు లేవు. కాబట్టి బల్లారాధన సమయంలో ఎన్ని పాత్రలు ఉపయోగించాలి అన్నది సంఘ అభిప్రాయమే అని మనం ముక్తాయించవచ్చు. ఒక సంఘం ఒకటి లేదా ఒక వెయ్యి పాత్రలను ఉపయోగించినా, యేసు ఆజ్ఞాపించినదే వారందరూ ఒక గిన్నెలోనిది త్రాగుతున్నారు.

2. *ప్రతివారం బల్లారాధన.* ప్రతివారం మొదటి రోజున ప్రభువు దినాన ప్రభురాత్రి భోజనమును సంఘం ఆచరించాలి. ఎందుకు? ఇందుకు రెండు సమాధానాలున్నాయి.

*మొదటిగా, వారంలో మొదటి దినాన ప్రభురాత్రి భోజనమును మొదటి శతాబ్దపు సంఘం ఆచరించినట్లు ఆధారం ఉంది.* అది అపొస్తలుల కార్యములు 20:7లో కనబడుతుంది: "ఆదివారమున (వారం మొదటి రోజున) మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మాటలాడుచుండెను." ప్రభు రాత్రి భోజనమును ఆచరించుటకు వారంలో మొదటి రోజున కూడుకోవడం అనేది, ఆది సంఘంలో వాడుక అని అర్థమవుతుంది. అంతేగాకుండా ప్రతివారం బల్లారాధనను ఆచరించడం అనే ఆవశ్యకత దీని ఒక్కదాని మీదనే ఆధారపడి లేదు. ఎప్పుడు మనం ప్రభు రాత్రి భోజనమును ఆచరించాలంటే, ఈ క్రింది వాక్యములను

చూడండి: (అ) ప్రభు రాత్రి భోజనమును ఆచరించమని యేసు ఆజ్ఞాపించారు (లూకా 22:19; 1 కొరింథీయులకు 11:24-26). (ఆ) ఆది సంఘం దీనిని ఆచరించింది (1 కొరింథీయులకు 11; అపొస్తలుల కార్యములు 2:42; అపొస్తలుల కార్యములు 20:7). (ఇ) ఆది సంఘం వారంలో మొదటి రోజున కూడుకుంది (అపొస్తలుల కర్యములు 20:7; 1 కొరింథీయులకు 16:1, 2). (ఈ) వారు వారంలో మొదటి రోజున కూడుకున్నప్పుడు, ప్రభురాత్రి భోజనమును ఆచరించారు (అపొస్తలుల కార్యములు 20:7). (ఉ) వారంలో మొదటిరోజు "ప్రభువు దినముగా" పిలువబడింది (ప్రకటన 1:10). (ఊ) అపొస్తలుల కాలం తర్వాత పరిశీలిస్తే సంఘం ప్రభురాత్రి భోజనమును ఆచరించిందనుటకు అపొస్తలుల కార్యములు 20:7 అనేక ఆధారాలలో ఒకటి.

*రెండవదిగా, అన్ని కాలాల్లోనూ సంఘం పట్ల దేవుని విధానంలో ప్రతివారపు బల్లారాధన భాగమైయుందని స్పష్టమవుతుంది.* (అ) ప్రభువు రాత్రి భోజనమును ఆచరించడం అవసరం. (ఆ) ఇది చారిత్రకంగా అన్నిచోట్ల ఆచరించబడిందనుటకు ఆధారం ఉంది. ప్రభు రాత్రి భోజనమును ఆచరించుటకు, త్రోయ, గలతీ, కొరింథీలోని సంఘాలన్ని వారం మొదటి రోజునే కూడుకున్నాయి. (ఇ) వారంలో మొదటి రోజుకు వేదాంత పర ప్రాముఖ్యతయుంది. ఎందుకంటే ఇది ప్రభువు దినంగా పిలువబడింది. ప్రభువు ఆ రోజుకు ఎందుకు ప్రాధాన్యత ఇచ్చాడంటే; వారంలో మొదటి దినానే ప్రభువు పునరుత్థానుడయ్యాడు. (ఈ) క్రొత్త నిబంధన సంఘంలో ప్రతి వారపు బల్లారాధన ఆచరించబడిందనుటకు ఆధారం స్పష్టమైంది.

దేవుని సంఘం ఈ భూమ్మీద ఉన్నంతకాలం ఆయన ఆజ్ఞలు దీనిపై బంధించు లేఖనములను జ్ఞానంగా, ప్రార్థనాపూర్వకంగా అధ్యయనం చేయడం ద్వారా, ప్రతి నేపథ్యమును పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఏ ఆజ్ఞలు, మాదిరీలు అనుసరించాలో మనం చెప్పవచ్చు.

### ఈనాటి సంఘం ఏది అనుసరించాలన్న విషయమై విభేదాలను పరిష్కరించడము

ఒక క్రొత్త నిబంధన ఆచారం లేదా పద్ధతిని మనం అనుసరించాలా వద్దా అన్న విషయమై తీర్మానించేందుకు మన వ్యాఖ్యానంలో ఈ ఆరు సూచనలను మనం ఉపయోగించినా, ఇది కష్టసాధ్యం అని మనం అంగీకరించాలి. దాని ఫలితంగా, ఒకానొక విషయంలో క్రైస్తవులు లేఖనములకు అవసరమైయున్నవాటిని అన్వయించే విషయమై విభేదిస్తుంటారు. అటువంటప్పుడు ఏంచేయాలి?

1. *విభేదం మనలను కృంగదీయనివ్వకూడదు.* స్త్రీలకు కొన్ని విషయాలపై స్థిరాభిప్రాయం ఉన్నప్పుడు, వారు ఖచ్చితంగా విభేదిస్తారు. మొదటి శతాబ్దంనుండి విభేదించడం ఒక సమస్య కాబట్టి సంఘం ఈ లోకంలో ఉన్నంతకాలం, అది ఒక సమస్యగానే ఉంటుంది.

2. *కొన్ని విభేదాలతో కలిసి జీవించడం మనం నేర్చుకోవాలి.* కొన్నిసార్లు విభేదాలతో పాటు ఫలితాలు వస్తాయి. అనవసర విషయాలపై భిన్నాభిప్రాయాలున్నా సహోదరులతో కలసి జీవించడం నేర్చుకోవాలి.

3. *మనం విభేదించినప్పుడు, మంచి లక్షణాలనే కలిగియుండి అందులో కొనసాగాలి.* (అ) మనం ప్రేమతో మెలగాలి, ఇక్కడ వివాదంలోని మూడవ భాగాన్ని గుర్తుంచుకోవాలి. "విశ్వాస విషయంలో ఐక్యత; అభిప్రాయ విషయంలో *స్వేచ్ఛ, అన్ని విషయాలలో ప్రేమ'*

అలాగే ఎఫెసీయులకు 4:15ఎను గుర్తుంచుకోవాలి "ప్రేమ కలిగి సత్యమును చెప్పాలి." (అ) మనకు తెలిసిన సత్యమును బట్టి విధేయులమై యుండాలి. దేవుని వాక్యంనుండి సత్యమును నేర్చుకునే మనసు కలిగియుండాలి. (ఇ) విభేదములను పెద్దగా చేయకూడదు (చూడండి 2 తిమోతి 2:24-26). (ఈ) మన సహోదరునితో సహవాసాన్ని భేదించే ఏదయినా అతనిని నాశనమయ్యేందుకు దోహదం చేస్తుందని గుర్తుంచుకోవాలి.

4. *మనలోని భేదాభిప్రాయములకు దూరంగా ఉండాలి.* మనం నమ్ముతున్న విషయాలను మన సహోదరులు నమ్మడం లేదంటే వారు నాశనమైపోతున్నారని అర్థంకాదు. ప్రభువుబల్ల సమయంలో ఒకే పాత్రను ఉపయోగించడం. ఆదివారం ఆరాధనకు ముందు సబ్బాతు బడిని నడపకపోవడం, సంఘ నిధులనుండి అనాధ శరణాలయాలను నడపకపోవడం లేదా సంఘంలో భుజించుటకు తిరస్కరించడం వంటివి పాపం కాదు. (ప్రభువు బల్లను అనుసరింపకపోవడం, బైబిలును బోధింపకుండడం, అనాధలను వదిలేయడం, వాక్యంలోని విషయాలను తిరస్కరించడం వంటివే పాపాలు.) అటువంటి పనులు చేసేవారు తప్పు అని ఆలోచించడం పాపం కాదు గాని, క్రొత్త నిబంధన కాలంలో మాంసాహారమును భుజించడం తప్పు అని భావించడం పాపంగానే ఎంచబడింది.[2]

5. *భిన్నాభిప్రాయముల విషయంలో మనం వాక్య సూత్రములను అనుసరించాలి.* రోమీయులకు 14 కొన్ని నిర్దిష్ట సూచనలనిస్తుంది. సంఘంలోని అభిప్రాయముల విషయంలో, పరస్పర అంగీకారం ఉండాలి. రోమా సంఘంలో, "బలహీన" విశ్వాసులు వీటిని అభిప్రాయములుగా గాక, విశ్వాస విషయములుగా పరిగణించారు. "బలహీన" సహోదరుడు బలవంతుడైన సహోదరుని విమర్శింపకూడదని, "బలవంతుడైన" సహోదరుడు "బలహీనుడైన" సహోదరుని తృణీకరింపక అంగీరించాలని పౌలు బోధిస్తున్నాడు. అంతేగాకుండా, తప్పు చేసిన వ్యక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు ఒక వ్యక్తి కొన్నిసార్లు తన స్వేచ్ఛనూ వదిలిపెట్టాలని పౌలు రోమాలో సూచించాడు. చివరిగా, మనం ఏదైతే తప్పు అని అనుకుంటామో దాన్ని చేయకూడదు అని పౌలు చెప్తున్నాడు.

6. అన్నిటికంటే ముఖ్యంగా, మనం ఏది మంచిదో దాన్నే చేసే విధంగా చూడాలి. ప్రపంచంలోని అన్ని సంఘాల సమస్యలను మనం పరిష్కరించలేము కాబట్టి, మనకర్థమైనంతవరకు దేవుడు మనలనేం చేసుకోమన్నాడో దాన్నే చేస్తున్నామని మనం నిశ్చయం చేసుకోవాలి. మనం ఏది సత్యమని రూఢిగా భావిస్తామో, పరలోకం వెళ్ళేందుకు శ్రోతలకు ఏది బోధిస్తామో దాన్ని అనుసరించి బోధించడం ఎంతో అవసరం. సువార్తలోని స్పష్టమైన సత్యాలను మనం నమ్మితే, సువార్తలోని స్పష్టమైన ఆజ్ఞలకు విధేయులమైతే, సువార్తలోని వాగ్దానాలను అంగీకరిస్తే, మనం వాక్యంలోని అన్ని వాక్య భాగములను అంగీకరించకపోయినా మన రక్షణ విషయమై నిశ్చయత కలిగియుండవచ్చు.

## ముగింపు

దేవునికి సంఘంపట్ల ఒక విధానం ఉంది. ఆ విధానాన్ని మనం ఎలా కనుగొనగలం? విశ్వాస విషయంలో ఆది సంఘమునకు ఏది ఆవశ్యకమో వాక్యాధారంగా నిశ్చయించిన తరువాత అవే విషయాలు ఈనాటి సంఘానికి ఆవశ్యకం అని మనం అంగీకరించాలి. క్రొత్త నిబంధన ఆచారాలు అప్పటి సంఘానికి దేవుని ఆజ్ఞలను ప్రతిబింబిస్తే అవే, ఈనాటి

సంఘానికి దేవుని ఆజ్ఞలను ప్రత్యక్షపరుస్తున్నాయి.

---

సూచనలు

[1]ఈ రెండు సందర్భాలు, యేసు జ్ఞాపకార్థం దీన్ని నియమించడం (చూడండి మార్కు 14:12–25; లూకా 22:7–20) మరియు త్రోయను విడవక ముందు పౌలు సహోదరులను కలుసుకోవడం (అపొస్తలుల కార్యములు 20:7–12). [2]క్రీస్తు శరీరంలో భేదములను నాటి విడిపోవడమునకు కారణమవడం పాపం. క్రీస్తు శరీరంలో చీలికకు కారణం విభేదాలు అయితే ఎవరో ఒకరు పాపం చేసియుంటారు.